# రైతు భరోసా – పి. యం. కిసాన్ పథకము

- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రైతులకు ఆర్థిక చేయూత అందించడానికి తేదీ : 15 అక్టోబర్ , 2019 నుండి వై.యస్.ఆర్ రైతు భరోసా - పి . యం కిసాన్ పథకమును అమలు చేయుచున్నది.
- అర్హులైన భూ యజమాని కుటుంబాలను ఈ పథకం కింద లబ్దిదారులుగా గుర్తించి, వారికి;
  - మొదటి విడత రూ. 7500/- మే నెలలో (పి.యం.కిసాన్ లబ్ధిరూ. 2000/- లను కలిపి)
  - రెండవ విడత రూ. 4000/- అక్టోబర్ నెలలో (పి.యం.కిసాన్ లబ్ధిరూ. 2000/- లను కలిపి)
  - మూడవ విడత రూ. 2000/- ప్రత్యేకంగా పి.యం.కిసాన్ లబ్ధిని జనవరినెలలో అందజేయడం జరుగుతుంది.
- అదేవిధముగా రాష్ట్రంలో భూమి లేని షెడ్యూల్ తెగలు , షెడ్యూల్ కులము, వెనకబడిన కులము మరియు మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతు కుటుంబాలకు , దేవాదాయ భూములు మరియు అటవీ భూమి సాగుదారులకు సంవత్సరానికి రూ. 13,500/- చొప్పున ఆర్థిక సహాయం 3 విడతలలో రైతుల ఖాతాలలోనికి స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి అందించడం జరుగుతుంది .
  - మొదటి విడత రూ. 7500/- లబ్ధిని మే నెలలో.
  - రెండవ విడత రూ. 4000/- లబ్ధిని అక్టోబర్ నెలలో .
  - మూడవ విడత రూ. 2000/- లబ్ధిని జనవరి నెలలో అందజేయడం జరుగుతుంది.

## మినహాయింపులు:

ఈ క్రింది వర్గాలకు చెందిన ఉన్నత ఆర్థిక స్థితి కలిగిన లబ్ధిదారులు ఈ పథకం కింద ప్రయోజనం పొందేందుకు అర్హులు కాదు:

A. సంస్థాగత భూమి కలిగినవారు

B. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఈ క్రింది వర్గాలకు చెందిన రైతు కుటుంబాలు

1. మాజీ మరియు ప్రస్తుతం రాజ్యాంగ పదవులను కలిగి ఉన్నవారు.
2. మాజీ మరియు ప్రస్తుత మంత్రులు/ రాష్ట్ర మంత్రులు మరియు మాజీ/ప్రస్తుత లోక్‌సభ/ రాజ్యసభ/ రాష్ట్ర శాసన సభలు/ రాష్ట్ర శాసన మండలి సభ్యులు.
3. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/కార్యాలయాలు/డిపార్ట్‌మెంట్‌లు మరియు దాని ఫీల్డ్ యూనిట్లు సెంట్రల్ లేదా స్టేట్ PSEలు మరియు ప్రభుత్వ పరిధిలోని అనుబంధ కార్యాలయాలు /స్వయంప్రతిపత్తి సంస్థలు అలాగే స్థానిక సంస్థల సాధారణ ఉద్యోగులు (మల్టీ టాస్కింగ్ స్టాఫ్/క్లాస్ IV / గ్రూప్ డి ఉద్యోగులు మినహా) సేవలందిస్తున్న లేదా పదవీ విరమణ పొందిన అధికారులు మరియు ఉద్యోగులు.

C. నెలవారీ పింఛను రూ.10,000/- లేదా అంతకంటే ఎక్కువ (మల్టీ టాస్కింగ్ స్టాఫ్/ క్లాస్ IV/గ్రూప్ మినహా) ఉన్న అన్ని పదవీ విరమణ పొందిన/రిటైర్డ్ పెన్షనర్లు.

D. పై వర్గం ఉద్యోగులు,గత అసెస్మెంట్ సంవత్సరంలో ఆదాయపు పన్ను చెల్లించిన వ్యక్తులందరూ డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు ఆర్కిటెక్ట్‌లు వంటి ప్రొఫెషనల్ బాడీలలో రిజిస్టర్ చేయబడి, ప్రాక్టీసులను చేపట్టడం ద్వారా వృత్తిని కొనసాగిస్తున్నవారు.

E. వ్యవసాయ భూములను కలిగి ఇంటి స్థలాలుగా మార్చబడిన , ఆక్వాకల్చర్ లేదా ఏదైనా ఇతర వ్యవసాయేతర వినియోగం రెవెన్యూ రికార్డులలోమార్చబడినా, రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల గ్రామ స్థాయి కార్యకర్తలు అవసరమైన గ్రామా స్థాయి తనిఖీ చేయాలి.

F. గత అసెస్మెంట్ సంవత్సరంలో కమర్షియల్ ట్యాక్స్/ ప్రొఫెషనల్ ట్యాక్స్/ GST చెల్లించిన వ్యక్తులు.

అర్హత షరతులు:

**A. భూ యజమాని రైతు కుటుంబాలు.**

1. ఈ పథకం యొక్క ప్రయోజనం భూమి పరిమాణంతో సంబంధం లేకుండా సామూహికంగా సాగు భూమిని కలిగి ఉన్న భూస్వామి రైతు కుటుంబాలకు @రూ.13,500/- సంవత్సరానికి (YSR RYTHU BHAROSA) కింద రూ.7500/- మరియు రూ.6000/- PM-KISAN కింద) భూమి రికార్డుల ప్రకారం, మినహాయింపులకు లోబడి కుటుంబానికి అందించబడుతుంది.
2. ROFR భూములు మరియు D పట్టా భూములు (సంబంధిత రికార్డు కలిగిన) సాగు చేస్తున్న రైతు కుటుంబాలు YSR రైతు భరోసా కింద లబ్ధి పొందేందుకు అర్హులు.
3. భూ సేకరణ జరిగి పరిహారం చెల్లించని భూములను సాగు చేస్తున్న రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు అర్హులు.
4. ఉమ్మడి భూమి విషయంలో, ప్రయోజనం అత్యధిక భూమిని కలిగి ఉన్న కుటుంబంలోని వ్యక్తి యొక్క బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది.
5. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తిగత కుటుంబ సభ్యులు కలిగి ఉన్న సాగు భూమి పరిమాణం ఒకేలా ఉంటే, ప్రయోజనం ఆ రైతు కుటుంబంలోని పెద్ద వ్యక్తి యొక్క బ్యాంకు ఖాతాకు బదిలీ చేయబడుతుంది.

**B. కౌలు దారులు**

1. కౌలు రైతు/కుటుంబ సభ్యునికి సొంత వ్యవసాయం/హార్టికల్చర్/సెరికల్చర్ భూమి ఉండకూడదు.
2. కుటుంబంలో లీజ ఒప్పందాలు అనుమతించబడవు.
3. భూమి లేని కౌలుదారు లీజకు తీసుకోవలసిన కనీస విస్తీర్ణము క్రింది విధంగా ఉంటుంది.

| వ.నె// | పంట | కనిష్ట లీజ విస్తీర్ణం (ఎకరాలు) |
|---|---|---|
| 1. | వ్యవసాయ ,ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ పంటలు | 1.0 Acre (0.4 Ha) |
| 2. | కూరగాయలు, పువ్వులు మరియు పశువుల మేత పంటలు | 0.5 Acre ( 0.2 Ha) |
| 3. | తమలపాకు తీగ | 0.1 Acre (0.04 Ha) |

4. భూమి పరిమాణంతో సంబంధం లేకుండా, కౌలు ఒప్పందం ఉన్న భూమి యజమాని కుటుంబానికి ఒక సాగుదారునికి మాత్రమే ప్రయోజనం పొడిగించబడుతుంది.
5. SC, ST, BC మరియు మైనారిటీ వర్గానికి చెందిన ఒక కౌలుదారు / సాగుదారు మాత్రమే భూమి యజమాని రైతులతో పాటు ప్రయోజనం పొందుతారు. ఒకే భూ యజమానికి బహుళ కౌలుదారులు ఉన్నట్లయితే, అటువంటి వర్గాలకు ప్రాధాన్యత క్రమంలో ST, SC, BC, మైనారిటీ కౌలుదారులు ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వబడుతుంది.

6. గిరిజన ప్రాంతాల్లో, శాసనం ప్రకారం, గిరిజన సాగుదారులు/కౌలుదారులు మాత్రమే గుర్తించబడతారు.
7. బహుళ లీజ ఒప్పందాలను కలిగి ఉన్న భూమి తక్కువ కౌలుదారు / సాగుదారు ఒకే యూనిట్‌గా ప్రయోజనం పొందేందుకు అర్హులు.
8. భూమిలేని కౌలుదారు/సాగుదారు మరియు అదే గ్రామంలో నివసిస్తున్న ఒక సన్న కారు రైతు మధ్య కుదిరిన కౌలు ఒప్పందం పరిగణించబడదు.

9. మినహాయించబడిన వర్గాల యజమానుల భూములను సాగుచేసే సాగుదారులు/కౌలుదారులు రైతు భరోసా కింద ప్రయోజనం పొందేందుకు అర్హులు.
10. ఇనాం భూములు/ఎండోమెంట్ భూములను సాగుచేసే కౌలుదారులకు దేవాదాయ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నమోదు చేసిన ఆధారాల ప్రకారం ప్రయోజనం పొడిగించబడుతుంది.